# శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెని లిమిటెడ్

(CIN: U01403AP2014 PTC 094771)
**రిజిష్టర్డ్ ఆఫీస్** : 3వ మరియు 4వ అంతస్థులు, బచ్చుల టవర్స్, ప్లాట్ నెం.29 & 30, యస్.జి.యస్. ఆర్ట్స్ కాలేజ్ రోడ్,
న్యూ ఇందిరా నగర్, తిరుపతి - 517501. ఫోన్ నె: 0877-2242173, 2242727,
email: secretarial@shreejamilk.com, www.shreejamilk.com

---

## నామినేషన్ కొరకు నోటీసు

శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెని లిమిటెడ్ యొక్క రాబోవు 11వ వార్షిక సర్వ సభ్యసమావేశములో పాలకమండలి యందు క్రింది తరగతుల లో ఏర్పడు ఖాళీలను భర్తీ చేయుటకు అర్హులయిన సభ్యుల నుంచి నామినేషన్ స్వీకరించుటకు మరియు నామినేషన్ కమిటీ ముందు పరిశీలనకు ఉంచుటకు ధరఖాస్తులను కోరడమైనది.

| క్రమ సంఖ్య | సభ్యురాలు తరగతి | ఖాళీల సంఖ్య |
|---|---|---|
| 1. | **తరగతి - ఎ** | **ఒకటి (1)** |
| 2. | **తరగతి - బి** | **ఒకటి (1)** |
| 3. | **తరగతి - సి** | **ఒకటి (1)** |

ఆసక్తి గల సభ్యురాలు ధరఖాస్తును పూరించి సంతకం చేసి అవసరమైన అన్ని దృవపత్రాలను ధరఖాస్తు పత్రమునకు జత చేసి 13 ఆగష్టు 2024వ తేదీ లోపల కంపెనీ రిజిష్టర్డ్ ఆఫీస్ నందు కంపెనీ సెక్రటరీకి సమర్పించవలెను లేదా రిజిష్టర్ పోస్ట్ / కొరియర్ ద్వారా పైన తెలిపిన కంపెని చిరునా మాకు పంపించగలరు.

ధరఖాస్తు పత్రాలను సభ్యురాలు కంపెనీ యొక్క రిజిష్టర్డ్ ఆఫీసు నుండి ప్రత్యక్షముగా పొందవచ్చును లేదా కంపెనీ యొక్క Website నుంచి డౌన్ లోడ్ చేసుకోగలరు. ఏదైనా సమాచారము లేదా సందేహాల కొరకు కంపెనీ సెక్రటరి గారిని పైన తెలిపిన ఫోన్ నెంబరు ద్వారా లేదా email ద్వారా సంప్రదించగలరు. కంపెనీల చట్టం యొక్క నియమాల ప్రకారం పాలకమండలి యొక్క నిర్ణయాలను నిర్ణీత పత్రాల ద్వారా మరియు 11వ వార్షిక సర్వసభ్య సమావేశపు నోటీసు ద్వారా తెలియచేయడం జరుగుతుంది.

పాలకమండలి ఆదేశం ప్రకారం
శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెని లిమిటెడ్

తేది: 03 ఆగష్టు 2024
స్థలం : తిరుపతి

యస్. అనిల్‌బాబు
కంపెనీ సెక్రటరీ

**నామినేషన్ పత్రము దాఖలు చేయుటకు పాటించవలసిన నియమ నిబంధనలు :-**

1. 01 ఏప్రిల్ 2022 నాటికి శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ "సభ్యురాలు" అయి ఉండవలెను మరియు గత రెండు ఆర్థిక సంవత్సరాలలో సభ్యుల విభాగంలో తరగతి ఎ లేదా బి లేదా సి గా ఒకే తరగతి లో ఉండాలి.
2. కంపెనీ యొక్క నియమావళిలోని 9.6 (ii) మరియు 9.16 నియమాలను సంతృప్తి పరచవలెను
3. దరఖాస్తు దారునికి చెందిన అభ్యర్థిత్వమును అదే తరగతికి చెందిన కనీసం 25 మంది సభ్యులు (11వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఓటు హక్కు కలిగినవారు) కనీసం 10 మిల్క్ పూలింగ్ పాయింట్ల నుంచి ప్రతిపాదించవలెను.
4. దరఖాస్తుదారురాలు ఖచ్చితంగా పాన్ కార్డు కలిగి ఉండవలెను
5. దరఖాస్తుదారురాలు కనీసం 12వ తరగతి లేదా ఇంటర్మీడియట్ తత్సమాన పరిక్షల గుర్తింపు పొందిన విద్యాసంస్థల నుంచి ఉత్తీర్ణురాలు అయిఉండవలెను.
6. నామినేషన్ తో పాటుగా పాలకమండలి సూచించిన విధంగా స్వీయ ధృవీకరణ / ప్రకటన పత్రము మరియు అవసరమైన అన్ని పత్రముల ను స్వయంగా సంతకము చేసి ధృవీకరించి సమర్పించవలెను. (అనగా విద్యార్హతలు, వయస్సు, చిరునామా, వ్యక్తిగత ధృవీకరణ పత్రమును మరియు పాన్ కార్డు మొదలగునవి).
7. దరఖాస్తుదారురాలు ఒక్కరోజు నోటీసు తో అయినను నామినేషన్ కమిటీ ముందు ఇంటర్వ్యూకు హాజరు కావలెను. (వ్యక్తిగతంగా లేదా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లేదా మరే ఇతర ఆడియో విజువల్ మార్గాల ద్వారా).
8. దరఖాస్తుదారురాలు నామినేషన్‌ను 16 ఆగష్టు 2024 లోపు ఉపసంహరించు కోవచ్చును.